


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510


ఇందిరా చెంచు కాలనీలో పోలీసుల విస్తృత తనిఖీలు..




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 271 | పేజీలు - 08 | వెల - 05/- | ఆదివారం 27-09-2026




## భారీ వర్షాలతో ఉత్తరాంధ్ర అతలాకుతలం..

- భారీ వర్షాలు, వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- వేటకు వెళ్లలేని మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం పంపిణీకి ఆదేశం
- ప్రకాశం బ్యారేజీకి ఎగువ, దిగువన కొత్త బ్యారేజీల నిర్మాణ ప్రతిపాదనలు
- తాజా వర్షాలతో రాష్ట్రంలోని జలాశయాల్లోకి 21 టీఎంసీల అదనపు నీరు
- రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గుదల

గత కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలు, వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, వేటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న మత్స్యకార కుటుంబాలకు తక్షణ సాయంగా 50 కేజీల బియ్యం అందించాలని ఆదేశించారు. అదే సమయంలో కృష్ణా నదిపై రెండు కొత్త బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు.

శనివారం జరిగిన ఈ సమీక్షలో అధికారులు రాష్ట్రంలోని తాజా పరిస్థితిని సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలో నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, పలుచోట్ల నివాస ప్రాంతాలు, పంట పొలాలు నీట మునిగాయని తెలిపారు. సహాయక చర్యలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి, ఎక్కడా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు. ఐదు రోజులుగా సముద్రంలోకి వెళ్లలేని మత్స్యకారుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి అండగా నిలవాలని, తక్షణమే బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు.

**కృష్ణాపై కొత్త బ్యారేజీలు.. నీటి భద్రతపై దృష్టి**

ఈ సందర్భంగా స్థానికంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రకాశం బ్యారేజీకి వరద నీరు పెరుగుతోందని అధికారులు తెలపగా, ఆ నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే మార్గాలపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పులిచింతల-ప్రకాశం బ్యారేజీ మధ్య ఒకటి, ప్రకాశం బ్యారేజీకి దిగువన మరొకటి చొప్పున రెండు కొత్త బ్యారేజీల నిర్మాణం అవసరమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి గతంలో రూపొందించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారు. అలాగే, హిర మండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించి, వంశధార నీటిని రిజర్వాయర్‌లోకి తరలించే పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్, విద్యుత్ శాఖల


మిగతా 2లో


## మన్మోహన్‌కు ‘భారతరత్న’ ఇవ్వాలి

: ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

- హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ
- పీవీ, మన్మోహన్ వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని వ్యాఖ్య
- మౌనాన్ని భాషగా మార్చి గొప్ప పాలన అందించారని ప్రశంస



మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం ‘భారతరత్న’ ప్రకటించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, విప్రో సర్కిల్ వద్ద మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మౌనాన్ని తన భాషగా మార్చుకుని, దేశానికి అద్భుతమైన పాలన అందించిన గొప్ప రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.


మిగతాది 2లో


## ఏపీని ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం.

● కర్నూలును విమానయాన, డ్రోన్ రంగాలుగా అభివృద్ధి చేస్తున్నాం ● కర్నూలు ఎయిర్‌పోర్టులో తొలి ‘ఫ్లైట్ ట్రైనింగ్ అకాడమీ’ని ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ● రూ.100 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన ‘ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ’ ● రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేలా పారిశ్రామిక, ఏవియేషన్ విప్లవం: మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే తిరుగులేని ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాను ఏవియేషన్, డ్రోన్, పారిశ్రామిక రంగాలకు కీలక కేంద్రంగా మారుస్తున్నామని ఆయన


మిగతాది 5లో


## లెక్కలేనంత మంది వైసీపీ నేతలపై కేసులు పెట్టారు!



● నిరసనల్లో పాల్గొన్న వైసీపీ నేతలపై కేసులు ఎత్తివేయాలన్న అంబటి ● పోలీసులు మితిమీరిన చర్యలకు పాల్పడ్డారని ఆరోపణ ● కోర్టులు అక్షింతలు వేసినా పోలీసుల తీరు మారడం లేదని విమర్శ

డీఎస్సీ అక్రమాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన వైసీపీ నేతలు, కార్యకర్తలపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు డిమాండ్ చేశారు.

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే



: ఈసీ ప్రెస్ నోట్‌పై కాంగ్రెస్ ఫైర్

● ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్ ● ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని పట్టు ● కోట్లాది మంది ఓటర్ల హక్కును హరించే కుట్ర జరుగుతోందని ఆరోపణ ● ఎన్నికల సంఘం ఇచ్చిన వివరణపై జైరాం రమేశ్ తీవ్ర విమర్శలు

భారత ఎన్నికల సంఘం (జుజ×) తీరుపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఆయనపై విచారణ జరపాలని డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా సవరణ (ూ×=) పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్ల పేర్లను తొలగించే భారీ కుట్ర జరుగుతోందని ఆరోపించింది. ఈ సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ శనివారం గట్టిగా పట్టుబట్టింది.


మిగతాది 2లో




## ఇరాన్--అమెరికా మధ్య మళ్లీ ఉద్రిక్తత!

● హార్ముజ్ జలసంధి విషయంలో కొనసాగుతున్న ప్రతిష్టంభన ● ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలని పెజెష్కియాన్ వ్యాఖ్య ● చమురు సరఫరాపై హార్ముజ్ జలసంధి ప్రభావంపై ఆందోళన ● అమెరికా--ఇరాన్ మధ్య మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే పరిస్థితి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హార్ముజ్ జలసంధిపై సందిగ్ధం అలాగే నెలకొని ఉంది. ఈ క్రమంలో ఇరాన్ ప్రతిపాదించిన హార్ముజ్ జలసంధిని మరో వారం రోజుల్లో ఓపెన్ చేసే విషయంపై అలాగే ఏడు రోజుల కాల్పుల విరమణ ఒప్పందాన్ని తాజాగా



## విభేదాల ప్రచారాన్ని ఖండించిన ఈసీ!

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించిందని వెల్లడి

- ఈసీలో విభేదాల వార్తలను ఖండించిన పూర్తిస్థాయి కమిషన్
- నిర్ణయాలన్నీ ఏకగ్రీవమేనని స్పష్టం చేసిన ముగ్గురు కమిషనర్లు
- పనితీరును మెరుగుపర్చేందుకు అంతర్గత విధానాల్లో కీలక మార్పులు
- ఈసీఐనెట్ పోర్టల్‌పై సమీక్షకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)లో కమిషనర్ల మధ్య తీవ్ర విభేదాలు తలెత్తాయంటూ గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలను కమిషన్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలకు తెరదించుతూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి


మిగతాది 2లో


## వేట నిలిచినా.. మత్స్యకార కుటుంబాలకు భరోసా

● తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల ఉచిత బియ్యం ● ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో బాధిత కుటుంబాలకు చేయూత ● బియ్యం పంపిణీకి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చాం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, సెప్టెంబర్ 26: తుఫాను హెచ్చరికలు, ప్రతికూల వాతావరణంతో వేట సాగక ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచిత బియ్యం మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సముద్రంలో వేటే జీవనాధారంగా ఉన్న మత్స్యకారులు ప్రతికూల


మిగతాది 2లో


## లంచం తీసుకుంటుండగా పద్మ అరెస్ట్

- జగిత్యాల జిల్లాలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సీడీపీవో
- అంగన్వాడీ సూపర్‌వైజర్ల నుంచి నెలవారీ వసూళ్లు
- నెలకు ఒక్కొక్కరి నుంచి రూ.1000 చొప్పున ఒప్పందం
- మూడు నెలలకు కలిపి రూ.63,000 తీసుకుంటుండగా ఏసీబీ దాడి
- అధికారిణి దారోజు పద్మను అదుపులోకి తీసుకున్న అధికారులు


2లో




# విభేదాల ప్రచారాన్ని ఖండించిన ఈసీ

శనివారం న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో సమావేశమయ్యారు. అనంతరం ముగ్గురూ కలిసి ఉన్న గ్రూప్ ఫోటోతో పాటు ఒక సుదీర్ఘమైన ప్రెస్ నోట్‌ను విడుదల చేశారు. కమిషన్ అంతర్గత పనితీరు, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ూ×=), ఓటర్ల నమోదు ప్రక్రియ, సాంకేతిక వ్యవస్థలపై వస్తున్న ఆరోపణలపై ఇందులో సమగ్రంగా వివరణ ఇచ్చారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన పలు నిర్ణయాలపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారని సెప్టెంబర్ 23న ఓ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సంఘం పనితీరుపై సందేహాలు వ్యక్తం చేస్తూ, మరింత పారదర్శకత అవసరమని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి కమిషన్ సంయుక్తంగా స్పందించింది.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కోసం 2025 జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను ముగ్గురు కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఆ తర్వాత ఈ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూళ్లను కూడా ఏకాభిప్రాయంతోనే విడుదల చేశామని తెలిపింది. ఈ ప్రత్యేక సవరణ ఆదేశాలను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని గుర్తుచేసింది.

కొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫారం-6లో, దరఖాస్తుదారులు తమ తల్లిదండ్రుల పేర్ల ద్వారా గత సవరణతో తమ సంబంధాన్ని ధ్రువీకరించాలనే నిబంధనపై వస్తున్న విమర్శలపైనా కమిషన్ స్పందించింది. ఈ డిక్లరేషన్‌ను కూడా సుప్రీంకోర్టు సమర్థించిందని తెలిపింది. అయితే, ఈ నిబంధన కేవలం ప్రత్యేక సవరణ ప్రక్రియకు మాత్రమే వర్తిస్తుందని, మిగతా సమయాల్లో ఎలక్టర్ల నమోదు నిబంధనలు, 1960 ప్రకారం నిర్దేశించిన ఫారాలనే వాడతామని స్పష్టం చేసింది.

గోవాలో 97 మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోవడంపై కూడా ఈసీ వివరణ ఇచ్చింది. ఇంటింటి సర్వే నిర్వహించి, అవసరమైన ఫారాలను సేకరించాలని గోవా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) సంబంధిత బూత్ లెవల్ అధికారులను ఆదేశించారని పేర్కొంది. ఇప్పటికే ఆ 97 మందిలో 81 మంది తమ పేర్లను చేర్చాలని కోరుతూ ఫారం-6 సమర్పించారని వెల్లడించింది.

ఇక, ఎలక్టోరల్ రోల్ డేటాబేస్‌కు యాక్సెస్ విషయంలో ఈసీఐనెట్ (జుజ×చీజు) పోర్టల్‌పై తలెత్తిన ఆందోళనలపైనా కమిషన్ స్పందించింది. క్షేత్రస్థాయి అధికారులకు వారి చట్టబద్ధమైన అధికారాలకు అనుగుణంగానే 'రోల్-బేస్డ్ యాక్సెస్' ఇస్తామని స్పష్టం చేసింది. ఈ పోర్టల్ పనితీరును సమీక్షించేందుకు ఓ సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందులో ఐఐటీ లేదా ట్రిపుల్ ఐటీకి చెందిన స్వతంత్ర నిపుణుడు కూడా ఉంటారని ప్రకటించింది. క్యాబినెట్ సెక్రటరీకి పంపిన లేఖ ఈసీ విధానపరమైన అంశాలకు సంబంధించింది కాదని, డిప్యుటేషన్‌పై ఉన్న ఓ అధికారి పని పునఃపంపిణీకి మాత్రమే సంబంధించిందని కమిషన్ స్పష్టం చేసింది. అంతర్గత పనివిధానాలను మరింత బలోపేతం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఈసీ ప్రకటించింది. ఇకపై కమిషన్ సమావేశాల అజెండాలను సభ్యులకు ముందుగానే సర్క్యులేట్ చేయాలని, సమావేశం అనంతరం మినిట్స్ జారీ చేయాలని నిర్ణయించింది. కమిషనర్లు అధికారులకు జారీ చేసే ఆదేశాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. ఢిల్లీ, మహారాష్ట్రల్లో ప్రత్యేక సవరణ గడువును పొడిగిస్తున్నట్లు తెలిపింది. తమ ప్రధాన నిర్ణయాలన్నీ సమష్టిగా, ఏకగ్రీవంగానే తీసుకున్నామని కమిషన్ పునరుద్ఘాటించింది.

# సీఈసీ రాజీనామా చేయాల్సిందే

ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలు ఉన్నాయంటూ మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో, ఈసీఐ నేడు ఓ ప్రెస్ నోట్ విడుదల చేసింది. ఈ వివరణ కాంగ్రెస్ ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈసీఐ ఇప్పుడు ఆత్మరక్షణలో పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ జైరాం రమేశ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా వరుస పోస్టులతో ఈసీఐని, సీఈసీని లక్ష్యంగా చేసుకుని పలు ప్రశ్నలు సంధించారు.

"మీడియా కథనాల్లో వచ్చిన ఆరోపణలను ఈసీఐ తన ప్రెస్ నోట్‌లో ఎక్కడా నేరుగా ఖండించలేదు. వాటి తీవ్రతను తగ్గించే ప్రయత్నం మాత్రమే చేసింది. గోవా విషయంలో తప్పు చేసి దొరికిపోయాక, తొలగించిన 97 మందిలో 81 మంది పేర్లను తిరిగి చేర్చామని సిగ్గులేకుండా చెబుతోంది. అంటే, మొదట ఓటర్ల హక్కును కాలరాసి, దొరికిపోయాక మళ్లీ వారి పేర్లను చేర్చుతున్నామని చెప్పడం ఎంతవరకు సమంజసం?" అని జైరాం రమేశ్ ప్రశ్నించారు.

ఢిల్లీ, మహారాష్ట్రల్లో ఓటరు నమోదు గడువును పొడిగించిన ఈసీఐ.. కర్ణాటక, తెలంగాణ, బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అన్యాయంగా ఓటు హక్కు కోల్పోయిన వారి పరిస్థితి ఏంటని నిలదీశారు. కేవలం ఒక వ్యక్తి అవినీతి వల్ల ఓటు హక్కు కోల్పోయిన ఈ రాష్ట్రాల ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఈసీఐకి లేదా అని ఆయన అన్నారు.

సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ఐఐటీ/ట్రిపుల్ ఐటీ నిపుణులతో ఈసీనెట్ పోర్టల్‌ను సమీక్షిస్తామని చెప్పడం, సమస్య ఉందని అంగీకరించడమేనని జైరాం రమేశ్ పేర్కొన్నారు. సీఈసీ ఏకపక్ష నిర్ణయాలు, ప్రతిపక్షాలపై ద్వేషం, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం, ముఖ్యంగా యువ ఓటర్లను (జెన్ $_{\gamma}$) లక్ష్యంగా చేసుకోవడం వంటి అంశాలు ఆయన అవినీతిని బయటపెట్టాయని ఆరోపించారు. ఫారం 6లో పార్లమెంటు ఆమోదం లేకుండా మార్పులు చేసి, యువత ఓటు నమోదు చేసుకోకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు.

సీఈసీ బ్యూరోక్రసీ ముసుగులో దాక్కోవాలని చూస్తున్నారని, కానీ ఆయన బండారం బట్టబయలైందని జైరాం రమేశ్ అన్నారు. దేశమంతా ఆయనను జవాబుదారీ చేయాలని చూస్తోందని, ఈ నేపథ్యంలో సీఈసీ రాజీనామా లేదా ఆయనపై విచారణ జరపడం మినహా మరో మార్గం లేదని స్పష్టం చేశారు.

---

# లంచం తీసుకుంటుండగా పద్మ అరెస్ట్

లంచాన్ని నెలవారీ వాయిదాల రూపంలో వసూలు చేస్తున్న ఓ ప్రభుత్వ అధికారిణి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ ఘటన తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. మెట్‌పల్లి చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సీడీపీవో)గా పనిచేస్తున్న దారోజు పద్మ, తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలపై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుంటారు. అయితే, ఈ తనిఖీల్లో ప్రతికూల నివేదికలు ఇవ్వకుండా ఉండేందుకు గాను, ఆమె పరిధిలోని 21 మంది అంగన్వాడీ సూపర్‌వైజర్ల నుంచి నెలవారీ మామూళ్లు డిమాండ్ చేశారు. దీని ప్రకారం, ఒక్కో సూపర్‌వైజర్ నెలకు రూ. 1000 చొప్పున ఆమెకు లంచంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో, మూడు నెలలకు సంబంధించిన మొత్తాన్ని ఆమె ఏకమొత్తంగా వసూలు చేసేందుకు సిద్ధమయ్యారు. 21 మంది నుంచి రూ.63,000 లంచం తీసుకుంటుండగా, పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు వలపన్ని ఆమెను పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలో పద్మను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఒక ప్రభుత్వ అధికారిణి ఇలా నెలవారీ పద్ధతిలో లంచం వసూలు చేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# భారీ వర్షాలతో ఉత్తరాంధ్ర అతలాకుతలం..

అలాగే, హిర మండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించి, వంశధార నీటిని రిజర్వాయర్‌లోకి తరలించే పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులకు సూచించారు.

**నిండిన జలాశయాలు.. తగ్గిన వర్షపాతం లోటు**

తాజా వర్షాల వల్ల రాష్ట్రంలోని 29 ప్రధాన రిజర్వాయర్లలోకి భారీగా నీరు వచ్చి చేరినట్లు ఇరిగేషన్ అధికారులు సీఎంకు వివరించారు. సెప్టెంబర్ 23 నాటికి 101 టీఎంసీలుగా ఉన్న నీటి నిల్వ, కేవలం మూడు రోజుల్లో 21 టీఎంసీలు పెరిగి 122 టీఎంసీలకు చేరిందని తెలిపారు. ఒక్క ఉత్తరాంధ్రలోని 11 ప్రాజెక్టుల్లోనే సుమారు 5 టీఎంసీల నీరు అదనంగా చేరిందని వివరించారు. ఈ వర్షాల వల్ల రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గిందని అధికారులు తెలిపారు.

గోదావరిపై ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రవాహం 1.20 లక్షల క్యూసెక్కుల నుంచి 3.50 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. వంశధారపై గొట్టా బ్యారేజీకి, నాగావళిపై నారాయణపురం ఆనకట్టకు కూడా ఇన్‌ఫ్లో రికార్డు స్థాయిలో పెరిగింది. పెరిగిన ప్రవాహాలను సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లతో పాటు చిన్న, మధ్య తరహా నీటి వనరులను కూడా నింపాలని సీఎం ఆదేశించారు. వరద తగ్గుముఖం పట్టినా, ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈసీ ప్రకటనతో అపోహలకు తెరపడింది: సీఎం

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)లో కమిషనర్ల మధ్య విభేదాలు తలెత్తాయంటూ వచ్చిన వార్తలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఇవాళ ఓ కీలక సమావేశం సందర్భంగా ఈసీ ఇచ్చిన ఏకగ్రీవ ప్రకటనతో అన్ని అపోహలకు తెరపడిందని ఆయన పేర్కొన్నరు. మన రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను ఈ ప్రకటన మరోసారి స్పష్టం చేసిందని ఎక్స్ వేదికగా శనివారం ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై నెలకొన్న వివాదం తాజాగా ఈసీ వివరణతో ముగిసిందని తెలిపారు.



స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తాయని, బలమైన ప్రజాస్వామ్యంలో గెలుపును, ఓటమిని సమానంగా, హుందాగా స్వీకరించడమే నిజమైన నాయకత్వ లక్షణమని హితవు పలికారు. రాజ్యాంగ సంస్థలను గౌరవించడం అత్యంత ముఖ్యమని, భారత ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పార్టీలకు అతీతంగా నాయకులందరి ఉమ్మడి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.

**సంయుక్త ప్రకటనతో వివాదానికి ముగింపు**

కాగా, గత కొద్ది రోజులుగా తమ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు భారత ఎన్నికల సంఘం పూర్తిస్థాయి కమిషన్ శనివారం తెరదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో సమావేశమయ్యారు. అనంతరం ముగ్గురూ కలిసి ఉన్న ఫోటోతో పాటు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. కమిషన్ అంతర్గత పనితీరు, ఓటర్ల జాబితా సవరణ, సాంకేతిక వ్యవస్థలపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

**వివాదానికి నేపథ్యం ఇదే..**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన పలు నిర్ణయాలపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ సెప్టెంబర్ 23న ఓ ప్రముఖ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సంఘం పనితీరుపై సందేహాలు వ్యక్తం చేస్తూ, మరింత పారదర్శకత అవసరమని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి కమిషన్ సంయుక్తంగా స్పందించి, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేసింది.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం 2025 జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను ముగ్గురు కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన ప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత కార్యక్రమ షెడ్యూళ్లను కూడా ఏకాభిప్రాయంతోనే విడుదల చేశామని తెలిపింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని గుర్తుచేసింది. నిర్ణయాలన్నీ సమష్టిగా, సంస్థాగత విధివిధానాలను అనుసరించే తీసుకుంటామని కమిషన్ స్పష్టం చేసింది.

## మన్మోహన్‌కు 'భారతరత్న' ఇవ్వాలి

(మొదటి పేజి తరువాయి)



ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మౌనాన్ని తన భాషగా మార్చుకుని, దేశానికి అద్భుతమైన పాలన అందించిన గొప్ప రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. అంతటి మహనీయుడికి భారతరత్న ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవ తీసుకుని మన్మోహన్ సింగ్‌ను భారతరత్నతో సత్కరించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా మేధావులను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్‌ల దార్శనికత వల్లే దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, దాని ఫలితంగానే నేడు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటివి రూపుదిద్దుకున్నాయని పేర్కొన్నారు. భూసేకరణ చట్టాన్ని తీసుకువచ్చి, భూనిర్వాసితుల అంగీకారాన్ని తప్పనిసరి చేసిన ఘనత మన్మోహన్ సింగ్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ జీవితం నేటి 'జెన్-జెడ్' సహా అన్ని తరాలకు స్ఫూర్తిదాయకమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేట నిలిచినా.. మత్స్యకార కుటుంబాలకు భరోసా

(మొదటి పేజి తరువాయి)

ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచిత బియ్యం మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సముద్రంలో వేటే జీవనాధారంగా ఉన్న మత్స్యకారులు ప్రతికూల వాతావరణంతో ఉపాధికి దూరమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆయా కుటుంబాల పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి ఉచిత బియ్యం అందించాలని నిర్ణయించారని తెలిపారు. ఆపద సమయంలో బాధితులకు సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని చెప్పారు. బియ్యం పంపిణీకి సంబంధించి జిల్లాల యంత్రాంగానికి అవసరమైన ఆదేశాలు ఇచ్చామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. తుఫాను ప్రభావిత తీర ప్రాంతాల్లో అర్హులైన మత్స్యకార కుటుంబాలన్నింటికీ ఈ సహాయం అందుతుందని స్పష్టం చేశారు. వేట నిలిచిపోయిన వేళ వారి కుటుంబాల ఆహార అవసరాలకు ఈ నిర్ణయం తోడ్పడుతుందని పేర్కొన్నారు. వాతావరణం అనుకూలించే వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. మత్స్యకారుల ప్రాణ రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రతికూల పరిస్థితుల్లో వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**పారాదీప్‌కు సురక్షితంగా చేరిన కాకినాడ మత్స్యకారుల పడవ**

కాకినాడ నుంచి చేపల వేటకు వెళ్లిన మోటరైజ్డ్ పడవ శనివారం ఉదయం ఒడిశాలోని పారాదీప్‌కు సురక్షితంగా చేరుకున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పడవలో ఉన్న తొమ్మిది మంది మత్స్యకారులు క్షేమంగా ఉన్నారని వెల్లడించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో మత్స్యకారులు తమ భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు

## లెక్కలేనంత మంది వైసీపీ నేతలపై కేసులు పెట్టారు

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుకు వినతిపత్రం అందించారు. ఘటనకు సంబంధం లేని వారిపై కూడా కేసులు పెట్టారని సీపీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అంబటి మీడియాతో మాట్లాడుతూ... లెక్కలేనంత మంది వైసీపీ నేతలపై కేసులు పెట్టారని అన్నారు. నిరసన సమయంలో పోలీసులు మితిమీరిన చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. విజయవాడలో మల్లాది విష్ణు ధర్నా చేస్తే ఆయనపై కోడిగుడ్లతో దాడి చేశారని... దాడి చేసిన వారిపై ఒక్క కేసు కూడా పెట్టలేదని మండిపడ్డారు. కోర్టులు అక్షింతలు వేసిన పోలీసుల తీరు మారడం లేదని అంబటి విమర్శించారు. తప్పుడు కేసులు పెడుతూ పోలీసులు అభాసుపాలు అవుతున్నారని ఎద్దేవా చేశారు. ఎస్సీ నేతలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులపై రౌడీషీట్లు తెరవడం ఏ ప్రాతిపదికన జరుగుతోందని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ మామాళ్ల దందా నడిపిస్తున్నారని... ఆయనపై కూడా రౌడీషీట్ పెట్టాలని అన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు..

(మొదటి పేజి తరువాయి)

బ్యారేజీల భద్రత, నాణ్యత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సహా నిపుణుల కమిటీలు లేవనెత్తిన అభ్యంతరాలను, సూచనలను పరిగణనలోకి తీసుకున్నామని, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల మేరకే పనులు చేపడతామని వెల్లడించారు. ఈ మూడు బ్యారేజీల భద్రతను పటిష్ఠం చేసి, వాటి పూర్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని ఆయన ఈ సమావేశంలో నొక్కిచెప్పారు.

## ఇరాన్--అమెరికా మధ్య మళ్లీ ఉద్రిక్తత

వారం రోజుల్లో ఓపెన్ చేసే విషయంపై అలాగే ఏడు రోజుల కాల్పుల విరమణ ఒప్పందాన్ని తాజాగా ట్రంప్ తిరస్కరించారు. ఈ మేరకు ఈ విషయాన్ని అంతర్జాతీయ ప్రముఖ దినపత్రిక ది వాల్ స్ట్రీట్ జర్నల్ ఓ నివేదికలో స్పష్టం చేసింది. మేరిటైమ్ ప్యాసేజ్ ను రీస్టోర్ చేసి హార్మూజ్ జలసంధిపై ఆంక్షలను ఎత్తి వేయాలని ప్రతిపాదించిన ఇరాన్ ప్రొపొజల్ ను ట్రంప్ తిరస్కరించడంతో ప్రస్తుతం ఇరు దేశాల మధ్య మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇక



హార్మూజ్ జలసంధి ప్రపంచ దేశాల వాణిజ్యానికి కీలకంగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రపంచ చమురు సరఫరాకు సంబంధించి హార్మూజ్ జలసంధి ప్రస్తుతం ఇరాన్- అమెరికా యుద్ధం కారణంగా ప్రతిష్టంభనకు గురైన సంగతి తెలిసిందే. గత ఏడు నెలలుగా హార్మూజ్ జలసంధి సందిగ్ధంలోనే ఉంది. " నేను ఇరాన్ ప్రొపోజల్ ను రిజెక్ట్ చేశాను" అని ట్రంప్ వైట్ హౌజ్ వద్ద ఉన్న రిపోర్టర్‌లకు వెల్లడించినట్లు సమాచారం. హార్మూజ్ జలసంధి మూసివేత కారణంగా ఇరాన్ బాగా నష్టపోతుంది. అందుకే తక్షణమే ఈ జలసంధిని ఓపెన్ చేయాలని ఇరాన్ భావిస్తోంది. ఈ క్రమంలోనే ప్రొపోజల్ ను పంపింది.. అని ట్రంప్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అంతేకాక నవంబర్ లో అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ముగిసిన తర్వాత ఇరాన్ పై మరోసారి భారీగా దాడులతో విరుచుకుపడే అవకాశం ఉందని ట్రంప్ తన సహాయకులతో చెప్పినట్లు అమెరికా అధికారుల వివరాలను తెలుపుతూ వాల్ స్ట్రీట్ జర్నల్ కీలక నివేదికలో వెల్లడించింది. మరోవైపు ఇరాన్ ప్రతిపాదించిన ఏడు రోజుల హార్మూజ్ జలసంధి ప్రొపోజల్ ను ట్రంప్ రిజెక్ట్ చేసిన తర్వాత ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రొపోజల్ ను అమెరికా యాక్సెప్ట్ చేస్తే ప్రాసెస్ అనేది స్టార్ట్ అవుతుందని అన్నారు. న్యూయార్క్ లో జరిగిన 81 వ యూనైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆయన టెహ్రాన్ కు బయల్దేరారు. యూఎన్జీఏ కార్యక్రమంలో భాగంగా ఇరాన్ అధ్యక్షుడు స్విట్జర్లాండ్, ఇరాక్, బంగ్లాదేశ్, నార్వే, ఆర్మేనియా, ది నెథర్లాండ్స్, లెబనాన్, పాకిస్థాన్ దేశాల అధినేతలతో సమావేశం అయ్యారు. అలాగే యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు, యూఎన్ సెక్రటరీ జనరల్ తోనూ భేటీ అయ్యారు.

## ఇందిరా చెంచు కాలనీలో పోలీసుల విస్తృత తనిఖీలు..



పాణ్యం సెప్టెంబరు 26 పల్లె వెలుగు : మండల కేంద్రంలోని ఇందిరా చెంచు కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలతో సీఐ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇళ్లను తనిఖీ చేశారు.అనుమానాస్పద వ్యక్తులు,అక్రమ కార్యకలాపాలు, నిషేధిత వస్తువులపై ఆరా తీశారు.నేరాల నియంత్రణలో భాగంగానే తనిఖీలు చేపట్టినట్లు సీఐ తెలిపారు.అనుమానాస్పద కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో

## ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల క్షేత్ర సందర్శన..



నంద్యాల సెప్టెంబర్ 26 పల్లె వెలుగు : డైస్ చొరవతో శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో క్షేత్ర సందర్శన ఆలోచనల సృష్టి' కార్యక్రమం నిర్వహించారు. పాణ్యం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు కళాశాలలోని ఏఐసీటీఈ ఆలోచనా, రోబోటిక్స్, డ్రోన్ ప్రయోగశాలలను సందర్శించారు. ఆవిష్కరణల ప్రక్రియ, నమూనాల రూపకల్పన, సమస్యలకు సాంకేతిక పరిష్కారాలపై అధ్యాపకులు అవగాహన కల్పించారు. రోబోట్ల నిర్మాణం, సెన్సార్లు, ప్రోగ్రామింగ్, నియంత్రణ వ్యవస్థల పనితీరును విద్యార్థులకు వివరించారు. డ్రోన్ నిర్మాణం, నియంత్రణ,భద్రతా ప్రమాణాలతో పాటు వ్యవసాయం,సర్వే, విపత్తు నిర్వహణలో వినియోగాన్ని తెలియజేశారు.

క్షేత్ర సందర్శన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత,శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాత్మక అభ్యాసం,సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు.

## గిరిజనులకు తాగు నీటి సౌకర్యం ఏర్పాటు





బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 26: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నెపాడు గ్రామానికి సమీపంలో ఉన్న నాయుని చెరువు చెంచుగూడెం లో గిరిజనులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈనెల 21న ఐ టి డి ఏ అధికారులు నాయిని చెరువులో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. గూడెంలో చాలా రోజుల నుండి బోర్లు మరమ్మతుకు నోచుకోవడం లేదని, దీనివల్ల తాగునీటికి తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు అధికారులు దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై స్పందించిన అధికారులు వెంటనే బోర్లను మరమ్మతు చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, ఈర్నపాడు పంచాయతీ కార్యదర్శి హసన్ బోర్ల రిపేర్ విషయంలో దృష్టి సారించారు. కాలనీలో రెండు చేతి బోర్లకు మరమ్మతులు చేయించారు. ఒక బోరులో భూగర్భ జలాలు అటుగంటి పోవటంతో అదనంగా పైపులు తెప్పించి బోరుకు బిగించి ఏర్పాటు చేశారు. కాలనీలో మరో మోటార్కు కూడా మరమ్మతులు చేయించారు. బోర్లన్నీ మరమ్మతు చేయించడంతో గిరిజనులకు తా గునీటి సౌకర్యానికి ఏర్పడిన ఇబ్బందులు తొలగిపోయాయి. ఈ విషయంలో స్పందించి బోర్లను మరమ్మత్తులు చేయించిన, అధికారులకు గిరిజన పుత్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా నెమ్మల్ల కుంటలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. గూడెంలో గడ్డి మందు పిచికారి చేసి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే బుడ్డా ను కలిసిన గ్రామ రెవెన్యూ సహాయకులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 26: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ నాయకులు శనివారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. శనివారం బుడ్డా స్వగృహమైన వేల్పనూరు లో గ్రామ రెవెన్యూ సహాయకులు ఈ మేరకు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శ్రీశైలం నియోజకవర్గం లోని బండి ఆత్మకూరు మండలానికి చెందిన 57 మంది, మహానంది మండలానికి చెందిన 30 మంది, వెలుగోడు మండలానికి చెందిన 32 మంది, ఆత్మకూరు మండలానికి చెందిన 40 మంది గ్రామ రెవెన్యూ నాయకులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. ముఖ్యంగా గ్రామ రెవెన్యూ సహాయకులకు పేస్కేలు ఇవ్వాలని అర్హత కలిగిన వీఆర్ఏలకు వన్ టైం సెటిల్మెంట్ కింద గ్రామ రెవెన్యూ అధికారులుగా పదోన్నతి ఇవ్వాలని కారుణ్య నియామకం కింద నామినేగా పనిచేస్తున్న వారికి రెగ్యులర్ వీఆర్ఏలుగా గుర్తించాలని కోరారు. తాము గత 11 రోజులుగా సమ్మె చేస్తున్నామని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కార మార్గానికి కృషి చేయాలని వీఆర్ఏలు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

## మైనారిటీ భవనాల నుంచి జిల్లా పరిషత్ కార్యాలయాన్ని తరలించడాన్ని స్వాగతిస్తున్నాం ఎస్ డి పి ఐ.









పల్లె వెలుగు నంద్యాల రూరల్. బాలికల మైనారిటీ భవనాల నుంచి జిల్లా పరిషత్ కార్యాలయాన్ని తరలించాలని తీసుకున్న నిర్ణయాన్ని ఎస్ డి పి ఐ స్వాగతిస్తోందని ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ తెలిపారు.

మైనారిటీ భవనాలను తిరిగి మైనారిటీ విద్యా, సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించేలా చేసిన ఈ నిర్ణయం ఎస్ డి పి ఐ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన పోరాటాల విజయంగా ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో నిర్ణయం తీసుకున్న మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ కి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి కి ఎస్ డి పి ఐ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

ఈసందర్భంగా ఏజాస్ హుస్సేన్ మాట్లాడుతూ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ఈ అంశాన్ని తన బాధ్యతగా తీసుకొని, భవనాలకు సంబంధించిన మిగిలిన 5 శాతం పనులను కూడా వెంటనే పూర్తి చేయించి, వచ్చే విద్యా సంవత్సరానికి అక్కడ బాలికల పాఠశాల, బాలికల కళాశాల, ఉర్దూ కళాశాల, ఉమెన్స్ హాస్టల్, సద్భావన భవన్ ప్రారంభమయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇప్పటికే నిర్మించిన మైనారిటీ భవనాలు ఖాళీగా ఉండకుండా, వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి నంద్యాల జిల్లా మైనారిటీ విద్యార్థులు, మహిళలు మరియు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం, జిల్లా సెక్రటరీ కరిముల్ల, సుల్తాన్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మజీద్ ఖాన్, అసెంబ్లీ సభ్యులు రిద్వాన్ ఆలం, హనీఫ్, అక్తర్ హుస్సేన్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బధిరుల వారోత్సవాలు

### నిర్వహించిన నవజీవన్ బధిరుల పాఠశాల.



**☛బధిరులు తమ వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఎదగాలి: డాక్టర్ రవి కృష్ణ.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మండల పరిధిలోని స్థానిక అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల ప్రత్యేక పాఠశాల లో అంతర్జాతీయ బధిరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నవజీవన్ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జాన్ మేరీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, లయన్స్ అంతర్జాతీయ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బధిర బాలలు తమ వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో జీవితంలో విజయాలు సాధించాలని కోరారు. చదువుతోపాటు క్రీడల్లో,సాంస్కృతిక కళలలో పాల్గొని విజయాలు సాధించాలని, బధిరుల కోసం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక క్రీడా పోటీలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు దివ్యాంగులకు జీవితంలో పైకి ఎదగడానికి ప్రస్తుతం అన్ని రకాల తోడ్పాటు అందిస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం 6000 రూపాయల నెలవారీ పెన్షన్ అందించడమే కాకుండా, ప్రత్యేక విద్యాసంస్థలు నెలకొల్పుతున్నారని, ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి ప్రోత్సహిస్తున్నారని , స్వచ్ఛంద సంస్థలు వారు విజయం సాధించడంలో సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వస్తున్నారని, బధిర విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి సంవత్సరం క్రీడా పరికరాలు అందించడమే కాకుండా అవసరమైన ఇతర సహాయ సహకారాలను నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, లయన్స్ క్లబ్, ఐఎంఏ తరఫున అందిస్తున్నామని అన్నారు.

ఈ సందర్భంగా బధిర బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాట, సంగీతం వినిపించక పోయినప్పటికీ, సంగీతానికి అనుగుణంగా, డాన్స్ టీచర్ సంజ్ఞలతో ఇచ్చే సూచనలతో చక్కటి నృత్య ప్రదర్శనలు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో నవజీవన్ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జాన్ మేరీ, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఇతర అధ్యాపక బృందం పాఠశాలలో చదువుకుంటున్న బధిర బాలలు పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన నెల రోజుల పసికందును సురక్షితంగా రక్షించిన వ్యక్తిని అభినందించిన నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్.




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్ నంద్యాల మండలం అయ్యలూరుమెట్ట సమీపంలో ఒక మహిళ తన సుమారు ఒక నెల వయస్సు గల పసికందుతో కలిసి కనిపించకుండా పోయిన విషయం నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్.179/2026, సెక్షన్ ఉమెన్ మిస్సింగ్ నమోదు చేయబడింది.ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, మహిళ మరియు పసికందు ఆచూకీ కోసం వివిధ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.

ఈ క్రమంలో అయ్యలూరుమెట్ట నుండి పెద్దకొట్టాల గ్రామానికి వెళ్లే మార్గంలో రహదారికి వెలుపల ఉన్న చెట్ల పొదల్లో సుమారు ఒక నెల వయస్సు గల శిశువు కనిపించింది.అటుగా వెళు తున్న ఒక వ్యక్తి శిశువును గుర్తించి, వెంటనే ఆమెను రక్షించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని శిశువును సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శిశువును ఆమె తండ్రి కేడెం శివ నాగరాజుకు చూపించగా, ఆయన తన కుమార్తెగా గుర్తించారు.శిశువు తల్లి కేడెం స్పందన ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మాట్లాడలేని స్థితిలో ఉన్నందున, శిశువు అక్కడికి ఎలా చేరుకుంది, ఎందుకు అక్కడ వదిలివేయబడింది అనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ విషయంపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

శిశువును గుర్తించి, సకాలంలో రక్షించి పోలీసులకు సమాచారం అందించిన వ్యక్తి చూపిన సమయస్ఫూర్తి, మానవతా దృక్పథం మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తనను నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్ అభినందించారు. సదరు వ్యక్తిని సత్కరించి ప్రోత్సాహక బహుమతి అందజేశారు.పసికందు సురక్షితంగా లభించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు మరియు శిశువును రక్షించిన వ్యక్తికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి భక్తుల విరాళం



బనగానపల్లె, సెప్టెంబర్ 26, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి అనంతపురం జిల్లా,శింగనమల మండలం, ఉలికలు గ్రామానికి చెందిన గుండ్రెడ్డి లక్ష్మి నారాయణ రెడ్డి, ఆయన సతీమణి లీలావతి, వారి కుమారుడు చంద్ర మోహన్ రెడ్డి , వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 50,116/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చకులకు శనివారం అందచేశారు

# మతసామరస్యానికి ప్రతీకగా ఉరుసు ఉత్సవాలు-:మంత్రి బీసీ

బనగానపల్లె, సెప్టెంబర్ 26, పల్లెవెలుగు



మతసామరస్యానికి ప్రతీకగా ఉరుసు ఉత్సవాలు అని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సహకార శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బేతంచర్ల రోడ్డులో హుస్సేనీ బాషా సాహెబ్, జండా వాలే సాహెబ్ దర్గాలో ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పాతేహాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి దర్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హుస్సేనీ బాషా సాహెబ్, జండా వాలే సాహెబ్ దర్గాలను సందర్శించి దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి



బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లెలో నిర్వహించే ఉరుసు ఉత్సవాలు హిందూ--ముస్లింల మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ప్రజలందరూ పరస్పర సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పట్టణ మాజీ ఉప సర్పంచ్ బురానుద్దిన్, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, టిడిపి నాయకులు గౌండ బాబు, కార్పెంటర్ షరీఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాణ్యం,గడివేముల ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశాన్ని తనిఖీ చేసిన డీఈఓ..

పాణ్యం సెప్టెంబరు 26 పల్లె వెలుగు : జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రెడ్డి శనివారం బలపనూరు జడ్పీహెచ్ఎస్‌లో జరుగుతున్న క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆకస్మికంగా తనిఖీ



చేశారు. పాణ్యం, గడివేముల మండలాలకు చెందిన ఇంగ్లీష్, హిందీ ఉపాధ్యాయులు సమావేశానికి హాజరయ్యారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాలని డీఈఓ సూచించారు. త్వరలో జరగనున్న ఎఫ్ఏ-2 పరీక్షలకు విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయాలని తెలిపారు. మిషన్ మార్చి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆర్.కోటయ్య, హెచ్ఎం నారాయణ, సమగ్ర శిక్ష ఎంఐఎస్ కోఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# వివిధ రకాల పింఛన్ల కొరకు 767 దరఖాస్తులు



దొర్నిపాడు, సెప్టెంబరు 26 (పల్లె వెలుగు న్యూస్): దొర్నిపాడు మండలంలోని 11 గ్రామపంచాయతీల నుంచి వివిధ రకాల పింఛన్ల కోసం మొత్తం 767 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 767 దరఖాస్తుల్లో 715 మంది అర్హులుగా గుర్తించడంతో వారి దరఖాస్తులను ఆమోదించినట్లు తెలిపారు. వివిధ కారణాలతో 52 దరఖాస్తులను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కావడం, అధికంగా భూమి కలిగి ఉండటం, వాహనాలు కలిగి ఉండటం వంటి కారణాలతో కొన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లు ఎంపీడీవో తెలిపారు. ఆమోదించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా పనిచేయాలి-డి ఐ ఈ ఓ





బనగానపల్లె, సెప్టెంబర్ 26, పల్లెవెలుగు విద్యార్థుల ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా లెక్చరర్లు పనిచేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ నంద్యాల జిల్లా అధికారి బి. శంకర్ నాయక్ పేర్కొన్నారు శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజికా సత్యప్రపూర్ణ అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డి ఐ ఈ ఓ బి. శంకర్ నాయక్ మాట్లాడుతూ మారిన సిలబస్‌కు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించిన స్టడీ మెటీరియల్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకొని, విద్యార్థులు వాటిని పూర్తిగా అభ్యసించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులను నిరంతరం మోటివేట్ చేస్తూ, నీట్, ఐఐటి ,జేఈఈ, ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు రాణించే విధంగా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, నిరంతర విద్యార్థులను ప్రోత్సాహించాలన్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచాలని, ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధ్యాపకులు సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కృష్ణుడు, ఆనంద్, నాగేశ్వర రెడ్డి, కిషోర్, రామయ్య, శ్రీలత, మోడల్ స్కూల్ సిబ్బంది చంద్రశేఖర్ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ సునీత ,సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి- సిఐటియు

బనగానపల్లె, సెప్టెంబర్ 26, పల్లెవెలుగు వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు జెవి సుబ్బయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా వీఆర్ఏలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు



10వ రోజుకు చేరుకున్నాయి. వీఆర్ఏలు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలిపారు. వీఆర్ఏల రిలే నిరాహార దీక్షలకు సీఐటీయూ నాయకులు జెవి సుబ్బయ్య మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ వీఆర్ఏలు 10 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రిలే దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉన్నారు వీఆర్ఏల సంఘం అధ్యక్షులు గౌస్ పీరా మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో నిరవధిక సహాయ నిరాకరణ ఉద్యమం చేయనున్నట్లు తెలిపార సందర్భంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం ఉపాధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్లు బాలుడు, సుబ్రహ్మణ్యం , వీఆర్ఏలు హరిబాబు, నాయుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే తొలగించాలి - సిపిఐ డిమాండ్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. ప్రజాస్వామ్యానికి



విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి ఎన్.రంగానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.రామాంజనేయులు మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన ఓటు హక్కు విషయంలో సీఈసీ అక్రమాలకు పాల్పడ్డారని, బీజేపీ వ్యతిరేక వర్గాల ఓట్లను తొలగించాలనే దుర్బుద్ధితో వ్యవహరించారని మండిపడ్డారు. ముగ్గురు సభ్యుల కమిషన్‌లో మిగిలిన ఇద్దరు కమిషనర్లు పలు సందర్భాల్లో అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ సీఈసీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్, సిపిఐ, సిపిఎమ్‌లతో కూడిన 'ఇండియా' కూటమి పక్షాలు ప్రధాని, హోంశాఖ మంత్రులకు లేఖలు రాసినా స్పందించకపోవడం విచారకరమన్నారు. సీఈసీని తొలగించకుండా కాలయాపన చేస్తే అది ప్రజాస్వామ్యానికి దుర్దినంగా భావించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ఈరోజు నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు వారం రోజుల పాటు దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చామని, ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పి.రామచంద్రయ్య మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. గత 10 నెలల కాలంలో తోటి కమిషనర్లు 14 సార్లు తీవ్ర అభ్యంతరాలు తెలిపినా పట్టించుకోకుండా ముందుకు సాగారంటే ఆయనకు ఒక్క నిమిషం కూడా ఆ పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. ఆయన నిర్వాకం కారణంగా దేశంలో దాదాపు 13 కోట్ల మంది అర్హులైన ప్రజలు ఓటు హక్కును కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి ఎన్.రంగానాయుడు మాట్లాడుతూ.. తీవ్ర అవకతవకలకు నిలయంగా మారిన 'ఎస్ఐఆర్' ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, సీఈసీ ఎంపిక ప్రక్రియ కోసం పాత చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, నాగరాముడు, రమేష్ బాబు, ప్రసాద్, భార్గవ్, భాస్కర్, మోట రాముడు తదితరులు పాల్గొన్నారు.

---

# పెద్దహరివాణంలో రీ-సర్వే గ్రామ సభ.

## -గ్రామస్థులతో అంశాలపై సమీక్ష నిర్వహించిన ఆర్డీఓ.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో ఫేస్--6లో భాగంగా నిర్వహించిన రీ-సర్వే గ్రామ సభకు ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) హాజరై కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వేకు సంబంధించిన అంశాలపై గ్రామస్థులతో సమీక్ష నిర్వహించి, వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన వివరాలను అధికారులు గ్రామస్థులకు వివరించారు. సర్వేకు సంబంధించి ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్పతో పాటు సంబంధిత అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## నీట్ పిజి లో ర్యాంకు సాధించిన బనగానపల్లె విద్యార్థి



బనగానపల్లె, సెప్టెంబర్ 26, పల్లెవెలుగు పట్టణంలోని బీసీ గుర్రెడ్డి కాలనీకి చెందిన ఉపాధ్యాయులు ముక్కెర ప్రసాద్ రెడ్డి సుబ్బరత్నమ్మ ల కుమారుడు ముక్కెర హర్షవర్ధన్ రెడ్డి నీట్ పిజీలో ర్యాంకును సాధించారు. ఇటీవల వెలువడిన నీటి పీజీ ఫలితాలలో హర్షవర్ధన్ రెడ్డి 538 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 4086వ ర్యాంకును సాధించారు. హర్షవర్ధన్ రెడ్డి నీట్ లో 2308 ర్యాంకును సాధించి మైసూర్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ను పూర్తి చేశారు. నీట్ పీజీలో ర్యాంకు సాధించిన హర్షవర్ధన్ రెడ్డిని పట్టణ ప్రముఖులు ఉపాధ్యాయులు అభినందించారు.

## 500 మందికి మెగా వైద్య సేవలు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలకు సంబంధించి ప్రత్యేక వైద్యులచే సుమారు 500 మందికి ఓపీ సేవలు అందించారు.కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జిలాని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శారదాబాయి, డీసీహెచ్ డాక్టర్ ఓ. లలిత, లెప్రసీ డాక్టర్ అంకిరెడ్డి. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్ చంద్రారెడ్డి, డాక్టర్ కాంతారావు నాయక్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ శ్రీజ, జిల్లా మాస్ మీడియా అధికారి మల్లేపల్లి పామన్నతో పాటు వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తారు రోడ్డుపైన గుంతలు పూడ్చినందుకు ఆర్ అండ్ బి అధికారులకు, కాంట్రాక్టర్కు కృతజ్ఞతలు.

**-ఉట్టి శ్రీనివాసులు బద్వేలు, మైదుకూరు అసెంబ్లీల బిజెపి ఇన్చార్జి**

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 26 (పల్లె వెలుగు ):పోరుమామిళ్ల నుండి కొమరోలు పోవు



రహదారిలో కాలవకట్ట గ్రామం నందు ప్రధాన రహదారిపై అనేక గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ అనేకమంది ఈ గుంతలలో పడి కాళ్ళు, చేతులు కూడా విరిగి, అనేక గాయాలతో నేటికీ కూడా చాలామంది ఇంటికే పరిమితమై వైద్యం చేయించుకుంటూ ఇంటి వద్దనే ఉంటున్నారు. ఈ సమస్యను ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులు స్పందించి ఇక్కడ గుంతలు సంపూర్ణంగా పూడ్చినారు. ప్రయాణికుల సమస్యల పట్ల వెంటనే స్పందించినటువంటి ఆర్ అండ్ బి ఎస్ సి చంద్రశేఖర్ గారికి,డి ఈ సలీం గారికి, ఏఇ ప్రసన్నలక్ష్మి గారికి మరియు కాంట్రాక్టర్ ఒంటిమిట్ట సుబ్బారెడ్డి గారికి బిజెపి బద్వేల్ అసెంబ్లీ ఇన్చార్జి ఉట్టి శ్రీనివాసులు మరియు కాలువ కట్ట గ్రామ ప్రజలు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన యువ వైద్యురాలుకు స్కూల్ కరెస్పాండెంట్ అభినందనలు!



గడివేముల పల్లె వెలుగు న్యూస్ గడివేముల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థినీట్ పీజీ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి హైదరాబాద్లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ లో ఎంబిబిఎస్ పూర్తిచేసుకుని ఉన్నత విద్యను అభ్యసించేందుకు పీజీ ప్రవేశ పరీక్ష రాశారు అందులో జాతీయస్థాయిలో 516 మార్కులు 8095 ర్యాంకు సాధించి ఉచిత పీజీ సీటును సాధించారు గడివేముల మండలం కు గుర్తింపు తీసుకువచ్చిన యువ వైద్య విద్యార్థినికి గడివేముల శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల కరస్పాండెంట్ రామేశ్వరరావు, ఏవో రాఘవేంద్రరావు అభినందనలు తెలిపారు. కష్టపడి చదివి జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.భవిష్యత్తులో వైద్య రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ పేదలు, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. వారి భవిష్యత్ విద్యాభ్యాసం, వృత్తి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని గడివేముల శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల కరస్పాండెంట్ రామేశ్వరరావు, గడివేముల గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా చౌడేశ్వరిదేవి విశేష పూజలు, పల్లకి సేవ



బనగానపల్లె, సెప్టెంబర్ 26, పల్లెవెలుగు మండలం లోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఈ రోజు పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం అమ్మవారి మూల మూర్తికి విశేష పూజలు నిర్వహించినారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తి కి విశేష అలంకరణ చేసి పల్లకీ సేవ మరియు సహస్ర దీపాలంకరణ సేవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఇందులో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# అనుమతి లేని ధర్నాలు,

### నిరసనలకు ప్రభుత్వ ఉద్యోగులు దూరంగా ఉండాలి.

**● నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. ● జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ .**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు విజయవాడలో నిర్వహించనున్నట్లు ప్రచారం జరుగుతున్న ధర్నా/నిరసన కార్యక్రమానికి ఎటువంటి అనుమతి లేదని నంద్యాల జిల్లా పోలీసు శాఖ స్పష్టం చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు అనుమతి లేని ధర్నాలు, నిరసనలు, ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనడం సంబంధిత ఆంధ్రప్రదేశ్ కండక్ట్ సర్వీస్ రూల్స్ మరియు అమలులో ఉన్న ఇతర నిబంధనలకు విరుద్ధంగా ఉండే అవకాశం ఉన్నందున, ఉద్యోగులు ఇటువంటి అనధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ సూచించారు.
విజయవాడలో అనుమతి లేకుండా నిర్వహించే ధర్నా లేదా నిరసన కార్యక్రమాలపై పోలీసు శాఖ నిరంతరం నిఘా ఉంచుతుంది. అవసరమైన సందర్భాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాలు మరియు ఇతర సాంకేతిక పరికరాల ద్వారా కార్యక్రమాల్లో పాల్గొనే వ్యక్తులను గుర్తించే చర్యలు చేపడతామని ఎస్పీ తెలిపారు.
పోలీసుల సూచనలు, అమలులో ఉన్న చట్టాలు మరియు నిబంధనలను ఉల్లంఘిస్తూ అనధికారిక ఆందోళనల్లో పాల్గొనే వారిపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసు శాఖ హెచ్చరించింది. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తూ, అనుమతి లేని కార్యక్రమాలకు హాజరుకాకుండా సంయమనం పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఏపీని ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

**☛కర్నూలును విమానయాన, డ్రోన్ రంగాలుగా అభివృద్ధి చేస్తున్నాం**
**☛కర్నూలు ఎయిర్‌పోర్టులో తొలి 'ఫ్లైట్ ట్రైనింగ్ అకాడమీ'ని ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**
**☛రూ.100 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన 'ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ'**
**☛రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేలా పారిశ్రామిక, ఏవియేషన్ విప్లవం: మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్**










పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే తిరుగులేని ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాను ఏవియేషన్, డ్రోన్, పారిశ్రామిక రంగాలకు కీలక కేంద్రంగా మారుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శనివారం కర్నూలు విమానాశ్రయంలో సుమారు రూ.100 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన రాష్ట్ర మొట్టమొదటి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఫ్టీూ) 'ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ'ని రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో మొట్టమొదటి పైలట్ శిక్షణ కేంద్రాన్ని కర్నూలులో ప్రారంభించడం ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. కేవలం ఎయిర్‌పోర్టుల నిర్మాణానికే పరిమితం కాకుండా శిక్షణ, నిర్వహణ (వీ=ూ), గ్రౌండ్ ఆపరేషన్స్ సహా సమగ్ర ఏవియేషన్ ఎకోసిస్టమ్‌ను ఏపీలో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు కర్నూలు సమీపంలో ఉండటం, ఏడాది పొడవునా పైలట్ శిక్షణకు అనుకూలమైన వాతావరణం ఉండటం ఇక్కడి ప్రత్యేకత అని వివరించారు. ప్రస్తుతం ఈ అకాడమీలో 3 శిక్షణ విమానాలు అందుబాటులో ఉండగా, త్వరలోనే వీటి సంఖ్యను 10కి పెంచి దేశంలోనే బలమైన విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.
దేశవ్యాప్తంగా విమానాల ఆర్డర్లు 1,600 దాటాయని, రాబోయే 10--15 ఏళ్లలో 30 వేల మంది పైలట్ల అవసరం ఏర్పడనుందని మంత్రి తెలిపారు. మన విద్యార్థులు పైలట్ శిక్షణ కోసం విదేశాలకు వెళ్లే పనిలేకుండా దేశీయంగానే అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ ఇస్తున్నామన్నారు. కర్నూలులో ఏర్పాటు కానున్న 'డ్రోన్ సిటీ'కి అనుగుణంగా ఇక్కడే డ్రోన్ల నాణ్యతా పరీక్షలు, ధృవీకరణ కోసం డీజీసీఏ (ఐ+జూ) ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కర్నూలు ఎయిర్‌పోర్టులో నైట్ ల్యాండింగ్ సదుపాయం, అదనపు విమాన సర్వీసుల కల్పనకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భోగాపురంలో 139 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు కానుందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు నూతన విమానాశ్రయాలు రూపుదిద్దుకోనున్నాయని స్పష్టం చేశారు.

**యువతకు ఉపాధి అవకాశాలు: మంత్రులు బీసీ, టీజీ**

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు నాయుడు విజన్‌తో 2017లో శంకుస్థాపన చేసుకున్న కర్నూలు ఎయిర్‌పోర్టు నేడు శిక్షణా కేంద్రంగా ఎదగడం గర్వకారణమన్నారు. ఓర్వకల్లులో తొలి దశలో 180 ఎకరాలు, రెండో దశలో 400 ఎకరాల్లో 'డ్రోన్ సిటీ' అభివృద్ధి కానుందని, స్థానిక యువతకు ఈ సంస్థలు విస్తృత ఉపాధి కల్పించాలని కోరారు.
పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ... సాంప్రదాయ ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులతో పాటు ఏవియేషన్ రంగంలో స్థానిక యువతకు అద్భుతమైన కెరీర్ అవకాశాలు లభిస్తాయన్నారు. కర్నూలు--విజయవాడ మధ్య ఉదయం, సాయంత్రం రోజువారీ విమాన సర్వీసులు నడపాలని, కర్నూలులో విమానాల మరమ్మతు కేంద్రం (వీ=ూ), రన్‌వే విస్తరణ, డీజీసీఏ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేంద్ర విమానయాన శాఖ జాయింట్ సెక్రటరీ మధుసూదన శర్మ, ఓరియంట్ ఏవియేషన్ చైర్మన్ డాక్టర్ ఆనంద్ జాకబ్, తదితరులు పాల్గొన్నారు.

# 28న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'

**కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల స్థాయిల్లో అర్జీల స్వీకరణ**
**సమస్యల స్థితిగతుల కోసం '1100' కాల్ సెంటర్‌ను సంప్రదించాలి: కలెక్టర్ డా. ఏ. సిరి**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలోని సునయన ఆడిటోరియంలో ప్రజల నుంచి స్వయంగా వినతులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.
జిల్లా కేంద్రంతో పాటు అన్ని రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు (=ఖూ), మండల రెవెన్యూ కార్యాలయాలు (తహసీల్దార్ ఆఫీసులు), మునిసిపల్ కార్యాలయాల్లోనూ ఈ వేదిక అందుబాటులో ఉంటుందని, ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
'1100' ద్వారా అర్జీల పురోగతి పరిశీలన సమర్పించిన దరఖాస్తులు ఏ దశలో ఉన్నాయో తెలుసుకోవడానికి, పరిష్కారం కాని పక్షంలో ఆ సమాచారం కనుక్కోవడానికి అర్జీదారులు కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా, ప్రజలు కార్యాలయాలకు రాలేని పక్షంలో వీవవనీశీయిఎ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా తమ సమస్యలపై ఆన్‌లైన్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

# రాయలసీమను ప్రపంచ ఉద్యానవన హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం.

**-నంద్యాల జిల్లాలో రు.986.63 కోట్లతో ఉద్యానవన అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ.**
**-15 క్లస్టర్లు.. 309 ఆర్‌బీకేలు.. 44,640 హెక్టార్ల అదనపు విస్తీర్ణ అభివృద్ధి.**
**-3 ఏళ్లలో ఉద్యాన ఉత్పత్తి, రైతుల ఆదాయం పెంపునకు ప్రత్యేక ప్రణాళిక.**
**-జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ



స్థాయిలో పోటీపడగలిగే ప్రపంచ స్థాయి ఉద్యానవన ఉత్పత్తుల కేంద్రంగా అభివృద్ధి చేయడమే 'రాయలసీమ హార్టికల్చర్ హబ్' ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ శనివారం తెలిపారు. ఉద్యానవన, నీటిపారుదల, రోడ్లు-భవనాలు, రవాణా తదితర శాఖల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.
రైతుల ఆదాయాన్ని పెంచడం, ఉద్యాన ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీతత్వాన్ని పెంపొందించడం, పంటల అనంతర నిర్వహణ, శీతల గిడ్డంగులు, రవాణా, ప్రాసెసింగ్, మార్కెటింగ్ మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా ఉద్యాన రంగంలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యాలని జేసీ వివరించారు.

### నంద్యాల జిల్లాలో రు. 986.63 కోట్లతో సమగ్ర ప్రణాళిక

నంద్యాల జిల్లాలో రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద 15 క్లస్టర్లను 309 రైతు సేవా కేంద్రాల పరిధిలో అభివృద్ధి చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టు అంచనా వ్యయం రు.986.63 కోట్లు కాగా, ప్రధానంగా ఉద్యాన విస్తీర్ణం పెంపు, పంటల అనంతర నిర్వహణ ( పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్), మార్కెట్ మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఉద్యానవన విస్తీర్ణానికి అదనంగా 44,640 హెక్టార్లను అభివృద్ధి చేసి, మొత్తం ఉద్యానవన విస్తీర్ణాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో సుమారు 3,19,441 మంది రైతులకు ప్రయోజనం చేకూరేలా కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు.

### ఉత్పత్తి 18.36 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 44.60 లక్షల టన్నులకు

ప్రతిపాదిత అభివృద్ధి చర్యలన్నీ అమలులోకి వస్తే నంద్యాల జిల్లాలో ఉద్యాన ఉత్పత్తి గణనీయంగా పెరిగే అవకాశం ఉందని జేసీ తెలిపారు. ప్రస్తుతం సుమారు 18.36 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న ఉత్పత్తి 44.60 లక్షల మెట్రిక్ టన్నులకు చేరేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. అదేవిధంగా, జిల్లాలో ఉద్యాన రంగం ద్వారా ప్రస్తుతం ఉన్న స్థూల విలువ జోడింపు (జి వి ఏ) రు.5,806.33 కోట్ల నుంచి మూడు సంవత్సరాల్లో సుమారు రు.10,396 కోట్లకు పెంచే లక్ష్యంతో ప్రతిపాదిత కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల సుమారు రు.4,589 కోట్ల అదనపు జి వి ఏ సమకూరే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### మూడు దశల్లో 15 క్లస్టర్ల అభివృద్ధి

నంద్యాల జిల్లాలోని 15 క్లస్టర్లను మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో బనగానపల్లె, మహానంది, నందికొట్కూరు, చాగలమర్రి, ఆత్మకూరు, ప్యాపిలి -× క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు.
రెండో దశలో ధోన్-××, ఆళ్లగడ్డ, జూపాడుబంగ్లా, నంద్యాల, కోయిలకుంట్ల క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు.
మూడో దశలో పేపులీ-××, డోన్-×, బేతంచెర్ల, పాణ్యం-గడివేముల క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.
ఈ మూడు దశల్లో మొత్తం 465 గ్రామాలు, 309 రైతు సేవా కేంద్రాలు ఈ ప్రణాళిక పరిధిలోకి వస్తాయని జాయింట్ కలెక్టర్ వివరించారు.

### రైతుల భాగస్వామ్యంతో ప్రణాళిక అమలు

హార్టికల్చర్ హబ్ కార్యక్రమంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించి, వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 2,000 నుంచి 2,500 మంది రైతులను సమీకరించి, ప్రతి క్లస్టర్‌కు మూడు బస్సుల చొప్పున మొత్తం 45 బస్సుల ద్వారా రైతులను కార్యక్రమాలకు తరలించేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాన్ని లైవ్ ప్రసారం ద్వారా ఒకేసారి రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.
రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు, పంటల అనంతర నిర్వహణ, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రాసెసింగ్, కోల్డ్‌చెయిన్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా ఉద్యాన రంగాన్ని రైతులకు మరింత లాభదాయకంగా మార్చే దిశగా సమగ్ర చర్యలు చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పేర్కొన్నారు.

# సర్వాంగ సుందరంగా ముస్తాబైన బనగానపల్లె షాదీఖానా..

**-నేడు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

బనగానపల్లె, సెప్టెంబర్ 26,పల్లెవెలుగు




బనగానపల్లె నియోజకవర్గంలో ముస్లిం కుటుంబాల వివాహాలు, శుభకార్యాలను గౌరవప్రదంగా నిర్వహించుకునేందుకు నిర్మించిన నూతన షాదీఖానా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభం కానుంది. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి షాదీఖానాను ప్రారంభించి ముస్లిం సోదరులకు అంకితం చేయనున్నారు.
2018లో మంజూరైన షాదీఖానా నిర్మాణ పనులు కొంతమేర పూర్తయిన అనంతరం నిలిచిపోయాయి. 2024లో బీసీ జనార్ధన్ రెడ్డి పనులను పునఃప్రారంభించి పూర్తి చేయించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.కోటికి అదనంగా రూ.1.60 కోట్ల సొంత నిధులు వెచ్చించి ఆధునిక వసతులతో భవనాన్ని నిర్మించారు. అంతేకాకుండా మరో రూ.18 లక్షల సొంత నిధులతో వంట పాత్రలు, షామియానాలను సమకూర్చారు. విశాలమైన ప్రధాన హాల్, డైనింగ్ సదుపాయం, వధూవరులకు ప్రత్యేక గదులు, సువిశాలమైన పార్కింగ్ తదితర సౌకర్యాలతో షాదీఖానాను తీర్చిదిద్దారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ముస్లిం కుటుంబాల కల నెరవేరడంతో బనగానపల్లెలో పండుగ వాతావరణం నెలకొంది. నూతన షాదీఖానా ఇకపై నియోజకవర్గ ముస్లిం కుటుంబాల వివాహాలు, శుభకార్యాలకు ఆత్మీయ వేదికగా నిలవనుంది.

# కూటమి పార్టీల ఆత్మీయ
# సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 26 పల్లె వెలుగు



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి పార్టీల మధ్య సమన్వయం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పరస్పరం ఆత్మీయంగా కలుసుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. కూటమి పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు సాగుతూ క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను మరింత పటిష్టం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామ, మండల, పట్టణ స్థాయిల్లో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై నాయకులు అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టాలని చర్చించినట్లు తెలిపారు వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు మళ్లీ పునరావృతం కాకుండా ప్రజలకు మెరుగైన పాలన అందించాలని మా లక్ష్యం అని ఎన్డీఏ కూటమి నాయకులం అందరూ ఐక్యంగా పనిచేస్తూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ముందుకు తీసుకెళ్తామన్నారు . ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి సంబంధించిన సమావేశంలో చర్చించడం జరిగింది గతంలో ఇతర నాయకులకు ఇచ్చిన హామీల కారణంగా కొంత ఆలస్యం జరిగింది అయితే సంబంధిత కుటుంబానికి న్యాయం చేస్తామని పార్టీ నాయకత్వం హామీ ఇచ్చింది త్వరలోనే ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రమాణ స్వీకారం జరిగేలా తీసుకుంటామన్నారు పార్టీ ఆళ్లగడ్డ నుంచి ప్రజలకు కార్యకర్తలకు ఒకటే భరోసా ఇస్తున్నా కూటమిలో ఎలాంటి విభేదాలు లేకుండా అందరం కలిసి పని చేస్తాం రాబోయే ఎన్నికల్లో ఐక్యంగా పోటీ చేసి విజయం సాధించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశీలకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, డోన్ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, జనసేన కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ యనమలతో పాటు కూటమి పార్టీల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా.

**-రాయలసీమ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రైవేట్ లిమిటెడ్' ఆధ్వర్యంలో సిరివెళ్లలో వాహనదారుల అవగాహన కార్యక్రమం.**





పల్లె వెలుగు సిరివెళ్ల. జాతీయ రహదారులపై రోజురోజుకు పెరుగుతున్న ప్రమాదాల గురించి ?సిరివెళ్ల జాతీయ రహదారి పక్కన ఉన్న నూకల నరసయ్య హోటల్ సమీపంలోని 'పాల్ టీ బార్' వద్ద సదస్సు నిర్వహించారు. వాహనదారులు పాటించాల్సిన పలు కీలక భద్రతా నియమాలను నిర్వాహకులు ప్రత్యక్షంగా వివరించారు. ?హైవేపై ప్రయాణించే సమయంలో క్షణకాలం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలకే ప్రమాదమని... ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని పిలుపునిచ్చారు." ?"ఈ సందర్భంగా ఆర్‌పీవో చిన్న ఓబయ్య, ఆర్‌పీ వెల్ఫేర్ వెంకటరమణ మాట్లాడుతూ. జాతీయ రహదారిపై ప్రయాణికుల భద్రత కోసం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను వెల్లడించారు. ?కర్నూలు నుంచి కడప వరకు ప్రయాణికుల అత్యవసర సేవల కోసం... 4 ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ?హైవేపై ప్రయాణిస్తున్నప్పుడు మీ వాహనం హఠాత్తుగా నిలిచిపోయినా,లేదా ఏదైనా ప్రమాదం జరిగినా... ఆందోళన చెందకుండా వెంటనే '1033' టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ?'మీ భద్రత -- మనందరి బాధ్యత'. ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించినప్పుడే ప్రమాద రహిత రహదారుల నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ప్రయాణించండి... సురక్షితంగా గమ్యం చేరండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పాల్గొన్నారు.

# కర్నూలులో సూపర్‌స్టార్ కృష్ణ కాంస్య విగ్రహం ఆవిష్కరించిన మంత్రి టీజీ భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని గాంధీనగర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన



సూపర్‌స్టార్ కృష్ణ కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ టీజీ భరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. సూపర్‌స్టార్ కృష్ణ ఎంతో క్రమశిక్షణ కలిగిన నటుడని అన్నారు. 350కి పైగా చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న గొప్ప నటుడు సూపర్‌స్టార్ కృష్ణ అని కొనియాడారు. కర్నూలు నగరంలో సూపర్‌స్టార్ కృష్ణ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని మంత్రి తెలిపారు. అభిమానులు తమ అభిమాన హీరోలపై ఉన్న ప్రేమను సేవా కార్యక్రమాల ద్వారా చాటుకోవాలని మంత్రి టీజీ భరత్ సూచించారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను అభిమానులు నిరంతరం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

# బద్వేల్ బిడ్డకు నీట్ పీజీ డెంటల్ లో ఆల్ ఇండియా ర్యాంక్!

బద్వేలు, సెప్టెంబర్ 26 ( పల్లె వెలుగు):బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్న గ్రామం చింతపుతాయపల్లె నుంచి ఒక యువ డాక్టర్ జాతీయ స్థాయిలో సత్తా చాటాడు. సాధారణ ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుల కుమారుడైన బిజివేముల హరి పవన్ కుమార్ రెడ్డి మే



నెలలో జరిగిన నీట్ పీజీ డెంటల్ ( ఎం. డి. ఎస్ ) పరీక్షలో ఆల్ ఇండియా 2288 ర్యాంక్, ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో టాప్ 18వ ర్యాంకు సాధించి బద్వేలు ఖ్యాతిని దేశ వ్యాప్తంగా చాటాడు.ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయులు బిజివేముల పోలిరెడ్డి - లక్ష్మీదేవమ్మ దంపతుల కుమారుడైన పవన్ చిన్నప్పటి నుంచి చదువులోనే కాదు క్రమశిక్షణలోనూ ఫస్ట్. తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయులు కావడం వలన విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి వందలాది మందిని ప్రయోజకులను చేస్తే, కొడుకు ఇప్పుడు వైద్య రంగంలో బద్వేలు ప్రజలకు సేవ చేయడానికి సిద్ధమౌతున్నారు..
ఈ సందర్భంగా హరి పవన్ రెడ్డి మాట్లాడుతూ... "నా తల్లిదండ్రులు అలాగే నా మేనమామ గాజులపల్లె మధుసూదన్ రెడ్డి (సాఫ్ట్వేర్ కెనడా)...నాకు ఆదర్శం. నా తల్లిదండ్రులు ఉపాధ్యాయ వృత్తి ద్వారా సమాజానికి సేవ చేసినట్లే, నేను వైద్యం ద్వారా నా బద్వేలు ప్రజలకు నాణ్యమైన, నమ్మకమైన వైద్య సేవలు అందించడమే నా జీవిత లక్ష్యం. నా విజయం బద్వేలు యువతకు స్ఫూర్తి కావాలి" అని అన్నారు.చిన్న గ్రామం నుంచి వచ్చి జాతీయ స్థాయిలో ర్యాంకు కొట్టిన పవన్ కు ఆత్మీయులందరూ అభినందనలు తెలిపారు...

## సామాజిక వర్గాల ఓటరు
# ముసాయిదా జాబితా ప్రచురణ

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించి ముసాయిదా జాబితా రూపొందింపు
- నగరపాలక, ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో నోటీసు బోర్డుల్లో జాబితా ప్రదర్శన
- జాబితాలో అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలి
- ఎలక్షన్ అడిషనల్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించే ప్రక్రియలో భాగంగా రూపొందించిన ముసాయిదా జాబితాను ఎలక్షన్ అడిషనల్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ప్రచురించారు. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ముసాయిదా జాబితాను నగరపాలక సంస్థ, ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సామాజిక వర్గాల వారీగా గుర్తించిన ఓటర్ల ముసాయిదా జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు పరిశీలించాలని సూచించారు. జాబితాలో తమ పేరు లేదా వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలోపు నగరపాలక కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిపి శబ్నం శాస్త్రీ, ఏసిపి నాగరాజు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో కాంక్రీట్ స్టాండ్లనే వాడాలి



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో వివాహాలు, నిశ్చితార్థాలు, గృహప్రవేశాలు, పూజా కార్యక్రమాలు, జన్మదిన వేడుకలు, ఇతర శుభకార్యాలను నిర్వహించే క్రమంలో షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేసేటప్పుడు రహదారులకు ఎలాంటి నష్టం కలగకుండా కాంక్రీట్ స్టాండ్లను మాత్రమే ఉపయోగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. ఎవరైనా రహదారులపై గుంతలు తవ్వితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. లక్షలాది రూపాయలతో నిర్మించిన రహదారులపై శుభకార్యాలు, ఇతర కార్యక్రమాల కోసం షామియానాలు ఏర్పాటు చేసేందుకు గుంతలు తవ్వడం, మేకులు కొట్టడం వల్ల రహదారులు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఒకసారి రహదారిని తవ్వడం వల్ల ఏర్పడే ప్యాచ్‌ల కారణంగా రోడ్డు నాణ్యత దెబ్బతినడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల రహదారులపై గుంతలు తవ్వడం, మేకులు కొట్టడం వంటి చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా కాంక్రీట్ స్టాండ్లు లేదా రహదారికి నష్టం కలగని ఇతర పద్ధతులను ఉపయోగించి షామియానాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్స్ చట్టం, 1994లోని సెక్షన్ 197తో భారీ జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. రహదారికి జరిగిన నష్టానికి నిబంధనల ప్రకారం సంబంధిత ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలతో పాటు కార్యక్రమ నిర్వాహకులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణ సమయంలో రహదారులకు నష్టం కలగకుండా నిబంధనలు పాటించాలని, క్షేత్రస్థాయిలో కమిషనర్ స్పష్టం చేశారు.

## ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలకు అవార్డుల పంట



పాణ్యం, సెప్టెంబరు, పల్లె వెలుగు 26 : ఆర్ జి యం ఇంజనీరింగ్ కళాశాలకు అవార్డుల పంట దక్కింది రాజస్థాన్ లోని జైపూర్ మ్యారిఎట్టు హోటల్లో రెండు రోజులుగా జరుగుతున్న 6వ ఏఐసిటి ఎడ్యు స్కిల్స్ కనెక్ట్ 2026 సదస్సులో కళాశాలకు మొదటి ర్యాంకు దక్కినట్లు కళాశాల ఎండి శివరాం తెలిపారు. శనివారం జరిగిన ఏఐసిటిఈ ఇంటర్న్‌ల్ షిప్ లో ఆర్ జి యం కళాశాలకు జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు లభించడం హర్షినియమన్నారు అలాగే 24 విభాగాలలో 24 అవార్డులు లభించాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ కు ఎక్సలెంట్ ట్ అవార్డు, హెచ్ ఓ డి డాక్టర్ సుబ్బారెడ్డి కి ఎక్సలెన్స్ అవార్డు దక్కిందన్నారు. ప్రతి ఏటా జాతీయస్థాయిలో నిర్వహించే ఈ సదస్సులో దేశంలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలలు పాల్గొంటాయి అన్నారు. కేంద్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి రాందాస్ ఆధవాలే, న్యాక్ చైర్మన్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నట్లు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థుల కృషితో పాటు కళాశాల యాజమాన్యం సహకారంతో ఈ అవార్డులు పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ , హెచ్వోడికి ఆయన అభినందనలు తెలిపారు.

## నరసాపురంలో ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలం నరసాపురం గ్రామంలోని 1 వ అంగన్విడి సెంటర్ లో శనివారం అంగన్వాడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



అంగన్వాడి టీచర్ జి సునిత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో తల్లులకు ఇచ్చే ఆహారంలో పోషక పదార్థాలు ఉంటాయని అన్నారు. తల్లులు పిల్లలు తినే పోషక ఆహారం గురించి అందులో ప్రోటీన్ ఐరన్ ఉండే ఆహార పదార్థాల గురించి తల్లులకు వివరించారు. అనంతరం అంగన్వాడి సెంటర్లలో పొందుతున్న సేవలు గురించి తల్లులు వారి అభిప్రాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది ఆయా కేంద్రాల టీచర్లు ఆయలు తల్లులు పాల్గొన్నారు.

# ఆదోని మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి.

-పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి.

-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నాగరాంతనహాళ్లిలో ధర్నా.




ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆదోని నియోజకవర్గ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు మండలంలోని నాగరాంతనహళ్లి గ్రామంలో స్వర్ణ సచివాలయం వద్ద శనివారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆదోని నియోజకవర్గ కార్యదర్శి బసాపురం గోపాల్, ఉపాధ్యక్షులు ముదుకప్ప తదితరులు పాల్గొని మాట్లాడారు. మహాకూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు గడిచినా రైతుల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదని వారు విమర్శించారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయడంతో పాటు రైతుల బ్యాంకు రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలని కోరారు.

**పత్తి రైతులను ఆదుకోవాలి**

ఈ ఏడాది పత్తి రైతులు విత్తనాలను నాలుగు నుంచి ఐదు సార్లు విత్తాల్సి వచ్చి తీవ్రంగా నష్టపోయారని నాయకులు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చేతికి వచ్చిన పత్తి పంట కూడా దెబ్బతిందని, నష్టాన్ని అధికారులు వెంటనే అంచనా వేసి రైతులకు పరిహారం అందించాలని కోరారు.

**ఉపాధి హామీ పనులు పెంచాలి**

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి రోజువారీ కూలీని రూ.700కు పెంచాలని, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల్లో ప్రతి కుటుంబానికి రూ.20 వేల కరువు పెన్షన్ కింద ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

అలాగే పశువులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలని, రేషన్ దుకాణాల ద్వారా ప్రతి కుటుంబానికి 15 రకాల నిత్యావసర సరుకులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని నాయకులు హెచ్చరించారు.

ఈ ధర్నాలో రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ, ముందస్తు చర్యలపై సమీక్షించిన జిల్లా జాయింట్ కలెక్టర్.

-సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. వర్షాకాలం, రాబోయే సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అవసరమైన విపత్తు నివారణ చర్యలు చేపట్టాలని జాయింట్ సూరజ్ ధనంజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు అడిషనల్ ఎస్పీ సుస్మిత స్వామినాథన్, డిఆర్‌ఓ రాము నాయక్, ఆర్డీవోలు, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ, ఆరోగ్య తదితర శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ విపత్తు నిర్వహణ, ముందస్తు చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....వర్షాకాలం, రాబోయే సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు, సమస్యాత్మక ప్రాంతాలు, అవసరమైన నిధులు, ప్రభుత్వానికి పంపాల్సిన ప్రతిపాదనలపై సమీక్షిస్తూ....కెనాల్ గట్లు బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కాలువలు పొంగిపొర్లే అవకాశం ఉన్న ప్రాంతాల్లో కరకట్టల పటిష్టత, సైడ్ లైనింగ్ పనులపై సమగ్ర నివేదిక అందించాలని సూచించారు. ప్రాజెక్టుల మెకానికల్ గేట్ల పనితీరును క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కాజ్‌వేలు, ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ట్రాఫిక్ మళ్లింపు చర్యలు సిద్ధం చేయాలన్నారు. బలహీనంగా ఉన్న వంతెనలు, కాజ్‌వేల స్థానంలో అవసరమైన నూతన వంతెనలు, కాజ్‌వేల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వేసవి లేదా విపత్తు పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు వర్షాభావం, అనావృష్టికి గురయ్యే




మండలాలు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పంటల రక్షణకు సంబంధించి రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని అన్నారు. విపత్తు అనంతరం పంట నష్టం, నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర అంశాలపై అంచనాలను వేగవంతం చేసేందుకు క్షేత్రస్థాయి బృందాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ముంపునకు గురయ్యే, సమస్యాత్మక గ్రామాల్లో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు, మెడికల్ క్యాంప్‌లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు క్లోరినేషన్ మాత్రలు, అవసరమైన మందులు, వైద్య సామగ్రిని తగినంతగా అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాల పూర్తి వివరాలు, చేపట్టాల్సిన పనులు, అవసరమైన నిధులు, ప్రభుత్వానికి పంపాల్సిన ప్రతిపాదనలపై శాఖల వారీగా సమగ్ర నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విపత్తు సంభవించిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే ప్రమాదాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం ద్వారా నష్టం తీవ్రతను తగ్గించవచ్చని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

# రైతులకు అండగా అభివృద్ధి పనులు.

-మార్కెట్ యార్డులో రూ.60 లక్షలతో నూతన షెడ్‌కు శంకుస్థాపన.

-ఆదోని డివిజన్‌కు రూ.90 కోట్ల తాగునీటి నిధులు: ఎమ్మెల్యే పార్థసారథి.







ఆదోని (పల్లె వెలుగు): రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఆదోని మార్కెట్ యార్డులో మరో అభివృద్ధి కార్యక్రమానికి కూటమి బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారథి శ్రీకారం చుట్టారు. నాబార్డు నిధులతో సుమారు రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన షెడ్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. 60 అడుగుల వెడల్పు, 100 అడుగుల పొడవుతో నిర్మించనున్న ఈ షెడ్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు మార్కెట్ యార్డుకు తీసుకువచ్చే పంటలను వర్షం, ఎండ తదితర పరిస్థితుల నుంచి సురక్షితంగా ఉంచుకునేందుకు ఈ షెడ్ దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సౌకర్యాలను దశలవారీగా మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మార్కెట్ యార్డులో షెడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి వరుసగా శంకుస్థాపనలు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

**ఆదోని డివిజన్‌కు రూ.90 కోట్ల తాగునీటి నిధులు**

ఆదోని ప్రజలకు మరో శుభవార్త ఉందని ఎమ్మెల్యే పార్థసారధి తెలిపారు. జల జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్య పరిష్కారానికి ఆదోని డివిజన్ పరిధిలోని ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాలకు కలిపి సుమారు రూ.90 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు వెల్లడించారు.

ఆదోని ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాల్సిన అవసరాన్ని గతంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ మేరకు సంబంధిత వివరాలు, పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

మంజూరైన నిధులతో తాగునీటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచి ప్రజలకు నిరంతరాయంగా మెరుగైన తాగునీటి సౌకర్యం అందించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పార్థసారధి పేర్కొన్నారు. రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు.

# ఆపరేషన్ "వజ్రప్రహార్"లో 153 అక్రమ మద్యం బాటిళ్లు సీజ్.

**-లిదొడ్డనగేరిలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.**

**-రికార్డులు, నంబర్ ప్లేట్లు లేని 9 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.**



ఆదోని (పల్లె వెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా కర్నూలు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ పరిధిలోని దొడ్డనగేరి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ ఆర్.కె. రవి కృష్ణ, ఐపీఎస్ (ఐజీపీ) పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఈ ఆపరేషన్‌లో సుమారు 40 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఆదోని రూరల్ సీఐ సి. నల్లప్ప, ఆదోని వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్, ఆదోని తాలూకా ఎస్ఐ రామాంజినేయులు, వన్‌టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్, గోపాల్, పెద్ద తుంబలం ఎస్ఐ విద్యాశ్రీ, ఈగల్ టీమ్ ఎస్ఐ రమేష్ నాయక్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

153 అక్రమ మద్యం బాటిళ్లు సీజ్

ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు ముందుగా గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలతో పాటు అద్దె ఇళ్లు, ఖాళీ భవనాలు, కిరాణా దుకాణాల్లో సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 153 బాటిళ్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేశారు. అదేవిధంగా సరైన రికార్డులు, నంబర్ ప్లేట్లు లేని 9 ద్విచక్ర వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. ప్రతి వాహనానికి తప్పనిసరిగా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని, నిబంధనలు పాటించకపోతే వాహనాలను సీజ్ చేసే అవకాశం ఉంటుందని పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు.

అనుమానితులకు కౌన్సెలింగ్

అనుమానిత వ్యక్తులు, తరచూ వివాదాలకు కారణమవుతున్న వ్యక్తులను పోలీసులు అక్కడికక్కడే పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో మెలగాలని, ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు.

ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు కుటుంబ వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.

డ్రగ్స్ సమాచారం 1972కు ఇవ్వాలి

తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఏపీ ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ

ఆపరేషన్‌లో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# "మీ భూమి--మీ హక్కు" రీ-సర్వేతో రైతులకు శాశ్వత పరిష్కారం.

**-భూముల హద్దులు, ప్రభుత్వ స్థలాలు, రహదారులను గుర్తించాలి.**

**-ఏపీ స్టేట్ కురుబ--కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**



ఆదోని (పల్లె వెలుగు): "మీ భూమి--మీ హక్కు" రీ-సర్వే ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఏపీ స్టేట్ కురుబ--కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అన్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో ఆదోని ఆర్డీఓ, తహసీల్దార్ అధ్యక్షతన నిర్వహించిన రీ-సర్వే అవగాహన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మీ భూమి--మీ హక్కు" రీ-సర్వే ద్వారా ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రీ-సర్వే అనంతరం రైతులకు ఎలాంటి ఖర్చు లేకుండా పట్టాదారు పాస్‌బుక్ అందించే ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ భూములపై స్పష్టత రావాలి

రీ-సర్వేలో ప్రభుత్వ భూములు, ఎల్‌సీ భూములు, హీనం భూములు, గ్రామకంఠ స్థలాలు, పోరంబోకు స్థలాలను గుర్తించి వాటి వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని అధికారులను కోరారు. అలాగే పొలాలకు వెళ్లే రహదారులను కొంతమంది రైతులు ఆక్రమించుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, రీ-సర్వేలో ఆయా రహదారులను గుర్తించి రైతులకు స్పష్టత కల్పించాలని సూచించారు.

లక్ష్మమ్మ చెరువును పరిరక్షించాలి

పెద్దహరివాణం గ్రామంలోని లక్ష్మమ్మ చెరువు పరిరక్షణపై కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు ప్రస్తుతం ఆక్రమణలకు గురై 30 ఎకరాలకు కూడా తగ్గిపోయిందని తెలిపారు. చెరువు భూమిని పరిరక్షించి, ఆక్రమణలను తొలగిస్తే సుమారు 2,000 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

రీ-సర్వేలో చెరువు అసలు విస్తీర్ణాన్ని గుర్తించి, చెరువు భూమిని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

పెద్దహరివాణానికి అదనపు సిబ్బంది అవసరం

పెద్దహరివాణం గ్రామం సుమారు 14 వేల ఎకరాల భూమి విస్తీర్ణంతో పెద్ద గ్రామంగా ఉందని, రెండు గ్రామ సచివాలయాలు ఉన్నాయని చైర్మన్ తెలిపారు. ఇంత విస్తీర్ణంలో రీ-సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు గ్రామానికి ఇద్దరు వీఆర్వోలు, ఇద్దరు సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లను ఏర్పాటు చేయాలని ఆదోని ఆర్డీఓ, తహసీల్దార్‌ను రైతుల తరఫున కోరారు.

రీ-సర్వే ప్రక్రియలో రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని, భూ హక్కులకు సంబంధించి స్పష్టమైన రికార్డులు రూపొందించాలని ఆయన అధికారులను కోరారు. గ్రామస్థులు, రైతులు కూడా రీ-సర్వే అధికారులకు సహకరించి తమ భూములకు సంబంధించిన వివరాలను సరిచూసుకోవాలని సూచించారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రారంభోత్సవం,,

**-ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ,**








నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 26 ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయనాగేశ్వర రెడ్డి తెలిపారు.నందవరం మండల కేంద్రంలో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, పాల్గొని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ శైలజ, విద్యా కమిటి చైర్మెన్ భీమన్న ఆధ్వర్యంలో కేజీబీవీ బాలికల వసతి భవనాన్ని ఎమ్మెల్యే బీవీ జయనగేశ్వర రెడ్డి,ప్రారంభించారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఆర్‌డబి శాఖ ఆధ్వర్యంలో ఎస్ హెచ్ నిధులతో రూ.2.50 కోట్ల వ్యయంతో 8 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎన్టీఆర్ సుజల స్రవంతి నీటి సరఫరా కేంద్రం, బస్‌స్టాండ్ వద్ద స్వర్ణ సచివాలయం, బీసీ కాలనీ కిందగేరి సీసీ రోడ్డు ప్రారంభించారు. ప్రజల సాధారణ అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోర్‌వెల్ నీటి సౌకర్యాన్ని కూడా ప్రారంభించారు. అనంతరం లింగాయత్ గేరిలో (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ – విలేజ్ హెల్త్ క్లినిక్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నందవరం మండలంలో రహదారులు, తాగునీరు, సాగునీరు, వైద్యం, విద్య వంటి మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పిస్తూ నందవరం మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే బీవీ తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో బీసీ సెల్ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులుఈరన్న గౌడ్,పీఏసీఎస్ అధ్యక్షులు, గోపాల్,టీడీపీ మండల అధ్యక్షులు, కాసిం వలి, మండల నాయకులు, రైస్ మిల్ నారాయణరెడ్డి, రఘుమూర్తి స్వామి, మండల విద్యాధికారి గోవిందు, డిఆర్డిఏ వెలుగు ఏపీఎం రాఘవేంద్ర, మండల తహసిల్దార్ అబ్దుల్ వహాబ్, కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ, కేజీబీవీ విద్యా కమిటీ చైర్మన్ భీమన్న, గ్రామ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు సూపర్వైజర్ దస్తగిరమ్మ



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 26, పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణం లోని 10, 2, 3, 5, 6, 7, 8, 14, 4 అంగన్వాడీ సెంటర్లలో శనివారం అంగన్వాడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడీఎస్ సూపర్వైజర్ దస్తగిరమ్మ మాట్లాడుతూ అంగన్వాడికి వచ్చే తమ పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య, అభినయ గేయాలు, బొమ్మలకు రంగుల వేయడం లాంటి కార్యక్రమాలు అంగన్వాడీ కేంద్రాలలో చేయిస్తామన్నారు. ఒక్కొక్క పిల్లవానికి గవర్నమెంట్ నుండి నాలుగు పుస్తకాలు మ్యాథ్స్,ఇంగ్లీషు , తెలుగు ఆక్టివిటీ బుక్స్ వచ్చాయన్నారు. ఆ బుక్స్ ద్వారా అంగన్వాడీ కార్యకర్త పిల్లలకు బోధిస్తుందన్నారు. ఈ విషయం తల్లులు తెలుసుకోవాలన్నారు. అలాగే ఉదయం 10 గంటలకు పిల్లలకి గుడ్డు తినిపిస్తారని, 12 గంటలకు వేడివేడి భోజనం అందిస్తామని, సాయంత్రం మూడు గంటలకి వేడి పాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు తమ పిల్లలని పంపించే తల్లులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం..



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల ప్రతిపాదిత ముసాయిదాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని, వాస్తవ పరిస్థితులు, సాధ్యాసాధ్యాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసి తుది జాబితాను ప్రచురిస్తామని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శనివారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల ప్రతిపాదిత ముసాయిదాను రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ప్రతినిధులు వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేశారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించిన అనంతరం అవసరమైన మార్పులు, చేర్పులు చేసి తుది జాబితాను ప్రచురిస్తామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిసిపి శబ్బం శాస్త్రీ, ఏసిపి నాగరాజు, మేనేజర్ జునైద్, సూపరింటెండెంట్ సుబ్బన్న, సి1 రామకృష్ణ, సి3 శ్రీకాంత్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఆర్వోలు, ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# బిన్ బ్యాగులపై అవగాహన.



రుద్రవరం. పల్లె వెలుగు : స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతి ఒక్కరూ బిన్ బ్యాగులపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని టి. లింగందిన్నె లో స్వచ్ఛ రథం, బిన్ బ్యాగులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి బిన్ బ్యాగ్లను ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకొని తడి పొడి చెత్తలను వేరు చేసుకునేందుకు ఇవి ఎంత ఉపయోగ పడతాయన్నారు. తడి పొడి చెత్తలను వేరు చేయడం వల్ల వర్మి కంపోస్టులను తయారు చేసుకునేందుకు ఎంతో దోహద పడడం జరుగుతుందన్నారు.???? రోజులకు ఒకసారి వచ్చే స్వేచ్ఛ రథం వారికి ఇస్తే వారు మీకు కావాల్సిన నిత్యవసర సరుకులు అందివ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు కార్యదర్శి శివకృష్ణ పాల్గొన్నారు.

# సమస్యలపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు వినతి పత్రం అందించిన వీఆర్ఏలు.



రుద్రవరం. పల్లె వెలుగు : తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె పోరాటం ఆగదని ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం వీఆర్ఏ సంఘం రుద్రవరం మండల అధ్యక్షుడు హుస్సేన్ భాష స్పష్టం చేశారు. శనివారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ స్వగృహంలో ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలిసిన వీఆర్ఏల "సమ్మె" లో భాగంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం నాయకులు మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో చిరు ఉద్యోగులుగా పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లు ఆనాటి బ్రిటిష్ వ్యవస్థ మొదలుకొని నేటి వరకు కూడా రాత్రి పగలు తేడా లేకుండా దశాబ్దాలు తరబడి ప్రభుత్వాలకు ప్రజలకు సేవలు చేస్తున్నా కూడా అభివృద్ధికి ఆమడ దూరంలో ఇంటిల్లపాది అర్ధాకలితో అలమటిస్తున్నామని వీఆర్ఏలు ఎమ్మెల్యే వద్ద వాపోయారు. దీర్ఘకాలికంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయని గత్యంతరం లేని స్థితి లోనే సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని వారు వివరించారు. నేటికీ సమ్మె 11 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని వెంటనే తమరు జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి దృష్టికి మా సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం దిశగా సహాయం చేయాలని కోరారు.

వీఆర్ఏలకు వెంటనే "పే స్కేల్" ఇవ్వాలని. నామిని వీఆర్ఏ లను వెంటనే రెగ్యులర్ చేయ్యాలని 5 సం,, సర్వీస్ ముగిసిన ప్రతి వీఆర్ఏకు వారి యొక్కవిద్యా అర్హతల మేరకు వెంటనే "వన్ టైం సెటిల్ మెంట్ " ద్వారా ప్రమోషన్లు కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏపి విఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి యల్లయ్య, డివిజన్ గౌరవ అధ్యక్షులు దేవధానం, నంద్యాల జిల్లా అధ్యక్షులు నందిపల్లి నాగేష్, ఎల్లయ్య, నరసింహా, కాశీం, జమాలయ్య, పవన్, మల్లేష్, ఆర్లప్ప, నారాయణ, నరసింహులు, హుస్సేన్ బాషా, సుస్మిత, నాగమణి, ఎలీషమ్మ తో పాటు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని 6 మండలాల విఆర్ఏ లు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com